REGEDN No 45
M 3813

విడిపత్రికం ౧ ౪

దయచేయండి!
మీకుటుంబ అవసరముల
కన్నిటికీ—
ఆదర్శ కేంద్రము
ఆనందభాండార్
సుల్తానుబజారు
కందస్వామి మార్కెట్టువద్ద
హైదరాబాదు - దక్కన్
ప్రొప్రయిటర్లు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక.

ప్రతియింట నుండదగిన
గ్రంథములు
[illegible]
౩౬౦ పేజీల [illegible]
రు. ౩-౮-౦ మాత్రమే
వైదికధర్మగ్రంథమండలి
సుల్తానుబజారు కందస్వామి
మార్కెట్టువద్ద హైదరాబాదు, ద.
ప్రకాశకులు;
మం. వేంకటేశ్వరరావు

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౬ తారణ సం. ఫాల్గుణ బ ౬ (౧-౬-౧౩౫౪ ఫ.) సోమవారము ● సంచిక ౧౭

జర్మనీ పూర్తిగా నిరాయుధం కావాలె

రష్యన్లకు కర్జన్ లైనువరకు యివ్వటం న్యాయం

బలిష్ఠమైన నానారాజ్య సమితి స్థాపనము

లండన్, ఫిబ్రవరి ౨౭

క్రిమియా సమావేశమునుగురించి ప్రారంభమైన మూడురోజుల చర్చా ప్రారంభములో ప్రధాని చర్చిల్ గారు యాల్టా సమావేశమునందు త్రైరాజ్యనాయక సమావేశమువారు చేసిన తీర్మానములను అంగీకరించవలసినదిగా కామన్సు సభవారిని కోరుచు ఉపన్యసించిరి. ఉపన్యాస ప్రారంభములో యాల్టా సమావేశమునకు ముందు మాల్టాయందు తాము రూజ్వెల్టుగారు కలసి మాట్లాడినవిషయమును తెలిపిరి. తరువాత యాల్టాయందు త్రైరాజ్యనాయక సమావేశము జరిగినట్లును యీ సమావేశమునకు ఫ్రాన్సును పిలువక పోవుటకు కారణము యుద్ధము నడువవలసినపూర్తి బాధ్యతను మూడుమహాసామ్రాజ్యములువహించ బానినతమపై మోపుకొన్నతరువాత, ఆమూడురాజ్యములనాయకులు అవసరములను బట్టి యిష్టము వచ్చిన ప్రదేశములో సమావేశమగుటకు ఏట్టి ఆక్షేపణములుండరాదు. అట్టి ముఖ్యమైన విషయములపై సమావేశములు జరిగినప్పుడు అన్ని రాజ్యములు ఆహ్వానింపబడవు. అంతేగాక పశ్చిమ యూరపులో బలిష్ఠమైన్య సమన్వితమై ఫ్రాన్సును స్థాపించుటయే బ్రిటీష్‌వారి యాశయము, జర్మనీ భవిష్యత్తును నిర్ణయించే యూరపియన్ సలహాసంఘములో ఫ్రాన్సుకుగూడ స్థానమున్నదనుటయు యాల్టా తీర్మానములలో ఫ్రాన్సు తప్పక ఒప్పుకొంటుందని చెప్పిరి.

సమ్మట యుద్ధానంతర ప్రపంచ వ్యవస్థా పద్ధతిని వివరించుచు, ౧౯౪౫ మార్చిలోగా జర్మనీ జపానులపై యుద్ధప్రకటనము చేసిన రాజ్యములవారందరు శాన్ ఫ్రాన్సిస్కోలో సమావేశమై తమ ఐకమత్యమును పెంపొందింప జేసుకొని భావి ప్రపంచ వ్యవస్థకొరకై మునుపటి నానారాజ్య సమితివంటిదిగా కుండా, మరియు బలిష్ఠమైన సమితి నొకదానిని స్థాపించి యికముందు యుద్ధములుగాని, యుద్ధప్రయత్నములుగాని రేకెత్తకుండ తగాదాలన్నియు శాంతియుతముగా పరిష్కారము చేయు హక్కులు దానికి యివ్వబడుననియు చర్చిల్‌గారు తెలిపిరి.

జర్మనీ మిత్రరాజ్యాలలో విభేదములు గలుగగలవని ఎంతో ఆశపెట్టుకొన్నది. కాని యీ క్రిమియా సమావేశమువల్ల మిత్రమండలివారిలో ముందటికంటె అధికముగా ఐకమత్యమభివృద్ధి యైనదని ధృవపడుచున్నది. జర్మనీకి సంపూర్ణ పరాజయం తప్పదు. తరువాత జర్మనీ పూర్తిగా నిరాయుధం చేయబడుతుంది. నాజీజం దాని యుద్ధపరిశ్రమలన్నీ నాశనము చేయబడగలవు. యుద్ధమువల్ల మిత్రరాజ్యాలకైన నష్టపరిహారం జర్మనీ యిచ్చుకోవలసివస్తుంది అంతే జర్మనుప్రజలను నాశనంచెయ్యటం, లేక తిండికి మాడ్చటం మా యభిమతముకాదు. ఈవిషయాలన్నీ జర్మనీని జయించినతర్వాత మిత్రరాజ్య సంఘమువారు నిర్ణయించగలరు అనిరి.

పోలెండు విషయము మాట్లాడుచు, వాస్తవిక భూభాగములకంటె పోలెండుయొక్క స్వాతంత్ర్యము గౌరవము, నాజీకము ఎక్కువ ప్రధానమైనవని యీప్రభుత్వమువారు అభిప్రాయపడినారు, కర్జన్ లైనువరకు మాకు కావలెననే రష్యనుల కోర్కె న్యాయసమ్మతమైనది. జారుకాలమునాటి రష్యా పశ్చిమ సరిహద్దునుండి లెంబురూ ప్రదేశమైన్య తూర్పునకే యిప్పటి కర్జన్ లైను గీయబడింది. ఈ లైనును బ్రిటిష్‌ప్రభుత్వమువారు యిదివరకే అంగీకరించినారు. అదిగాక, దీనికి పరిహారముగా పోలెండుకు పశ్చిమమునను ఉత్తరమునను జర్మను రాజ్యభాగములు యివ్వబడతవి, రష్యాకూడ తను పడి యిట్టితీర్మానమును చేసినారని ఎన్నడూ అను కోర్డు. రెండుదేశములవారికి క్షేమకరమగునట్లు తీర్పు న్యాయసమ్మతము.

యుద్ధానంతరము పోలెండులో రాజకీయము సుస్థిరముగాయుండి ప్రజలు తమ యిష్టమువచ్చిన ప్రభుత్వనిర్మాణమును గావించుకొనవచ్చును. జపుగరోపు ఎన్నికలయందు నాజీ, ఫాసిస్టు పార్టీవారికి, వారి అనుయాయులకు తప్ప మిగతవారందరికి ఓటిచ్చు హక్కుండును. వారు లండన్‌లోయున్న పోలిషు ప్రభుత్వము బ్రిటిష్‌వారు సంవత్సరముక్రిందటయిచ్చిన సలహాను అనుసరించినట్లయితే, యిప్పుడు పోలెండులోయున్న లూబ్లిన్ ప్రభుత్వము అవసరమే లేకపోయేది. అయినప్పటికి లండన్‌లోయున్న పోలిషు ప్రభుత్వాన్నే బ్రిటీష్‌వారు గుర్తిస్తారు అనిరి.

తరువాత ఇటలీవిషయమున బ్రిటన్ అమెరికాలకున్న వ్యవహారములను వివరపరచి, చర్చిల్‌గారు ఈజిప్టు ప్రధాని హత్యమీద తమ విషాదమును వెలిబుచ్చిరి. తమ ఉపన్యాసమును ముగించుచు, యింతవరకు అక్షరాజ్యాలపై యుద్ధప్రకటనము గావించిన రాజ్యముల నభినందించిరి.

చర్చిల్‌గారి ఉపన్యాసానంతరము ఆర్థర్ గ్రీన్‌వుడ్ (లేబర్) గారుమాట్లాడుచు, ప్రధానులు నిష్కల్మష హృదయముతో సభయందు ప్రవేశపెట్టు విషయములనన్నిటినీ తామందరూ ఒప్పుకొందుమనియూ కనుక తాను హృదయపూర్వకముగా న్యాయమను కొన్న విషయములపై పదేపదే విశ్వాసమును తెలుపకోవుట అనవసరమనెను. పోలెండు విషయమై నిర్ణయాలు చేసేటప్పుడు వారి సమక్షములో చేస్తే బాగుండేదికాని, వారికితెలియకుండా చేయుటసమంజసము కాదని విమర్శించి భావిప్రపంచ వ్యవస్థకై ఒక్క రాజకీయముగానే కాకుండా ఆర్థికముగాకూడా సరిపాలించు ఒకసంస్థ అవసరమని సూచించెను.

లార్డ్ దన్లాన్, పోలెండు పరిష్కారము అట్లాంటిక్ చార్టర్ నియమములకు పూర్తిగా వ్యతిరేకమనెను. పోలెండు సమస్యపై కొంతమంది కన్సర్వేటివ్ సభ్యులు విశ్వాసతీర్మానానికి సవరణలు ప్రతిపాదించారు. తీర్మానానికి వ్యతిరేకముగాను అనుకూలముగాను చర్చలు జరిగినవి. తుదకు [illegible] అనుకూలురుగాను వ్యతిరేకులెవ్వరూ లేకుండా కామన్సుసభ ఏకగ్రీవముగా అంగీకరించింది.

ఈ సమావేశాన్ని ముగిస్తూ విదేశాంగమంత్రి యీడెన్ ఆస్ట్రియానుగురించి మాట్లాడుచు, ఆస్ట్రియాను విముక్తరాజ్యముగా ఎంచ వీలులేదు. ఈదేశము నాజీరాజ్య వినాశమునకై ఏమిచేసెనో చూడవలె. కనుక యీ అవకాశాన్ని ఆస్ట్రియావారు పోగొట్టుకోరనుకుంటానని తెలిపినారు.

స్వతంత్ర జర్మనీ ఉద్యమము

రష్యాలో కొన్నిదినాలనుండి స్వతంత్ర జర్మన్ ఉద్యమము జోరుగా సాగుచున్నది. దీని ఫలితముగా జర్మనీయందు రష్యావారిచే ఆక్రమింపబడిన ప్రదేశములయొక్క పరిపాలనా భారమంతా స్వతంత్ర జర్మనులకు వప్పగిస్తామని సోవియట్లు ఒప్పుకున్నారు. ఈ ఉద్యమములు ఫ్రాన్సుయొక్క స్వీడన్‌లలో గూడా సాగుచున్నవి. ఫ్రాన్సునందలి యుద్ధఖైదీల క్యాంపులలో వేలకొలది మెంబర్లు యీ యుద్యమములో చేరినారు. ఫ్రెంచివారుగూడా రాముటిమింపుకొన్నజర్మను భాగాన్ని స్వతంత్రోద్యమ పాలనకు యిచ్చివేయుట కొప్పుకొన్నట్లు గట్టిగాతెలుస్తున్నది.

ఈ మధ్య బ్రిటన్‌లోగూడా యీ యుద్యమము ప్రారంభింపబడింది. అచ్చటి ప్రతినిధులు ఒక సమావేశమును గావించి మాస్కో మొదలైన ప్రదేశము లయందున్న యిట్టియుద్యమములకు సహాయసహకారములు చేయవలయునని తీర్మానించిరి. ఫిబ్రవరి ౨౬ తేదీన యీ సందర్భమున ఒక గొప్ప ప్రజాసభ జరిగి ఈ యుద్యమమునకు ఎక్కువ ప్రోత్సాహమివ్వబడనున్నది. పై పరిస్థితుల ననుసరించి బ్రిటీష్ వారుగూడా తమదేశమునందలి యీ యుద్యమమునకు జర్మనీయందు తమకు కొరకు రాజ్యభాగ పరిపాలనాధికారము నప్పగింతురని భావింపబడుచున్నది.

యుద్ధవార్తలు

జర్మనులకు పశ్చిమములో రైనునది ఒకపెద్ద రక్షణగా భావింపబడుచుండెను. కాని వారము దినములనుండి అమెరికన్ సైన్యాలు యీనదిని దాటటానికి తీవ్ర ప్రయత్నాలుచేసి రైనునది ఒడ్డునయున్న కొలోన్ పైదాడి ప్రారంభించినారు ఇన్నుటు అమెరికనుల నావ దళములుగూడఆనదిపైయున్న డస్సెల్‌డార్ఫ్ అనేపట్టణాన్ని సమీపించి శత్రువును ప్రచండముగా ప్రతిఘటిస్తున్నది జర్మనులుకొలోన్‌ను ఖాళీచేసే ఎత్తులో యున్నారట. నదిని దాటిపూర్వ ఒడ్డుకు పోవ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక తూర్పు రంగములో రష్యనులు ఓడర్‌నది తూర్పువడ్డున కాపు కాస్తూ దావాపు అంతప్రదేశాలు పట్టుకొన్నారు డాంజింగ్‌లోయున్న జర్మనులు పట్టుబడే స్థితిలోయున్నారట మార్షల్ కొనెవ్ సైన్యాలు ఓడర్‌నదిని కొన్నిచోట్ల దాటినవట.

ఇతర రంగాలలో మిత్రసైన్యాలు సక్రమంగా పురోగమనము సాగిస్తూనే యున్నవి అంతకంటె గొప్పవిశేషాలేవీలేవు.

ఇరాక్ చిన్నబుచ్చుకుంది.

ఈమధ్య యాల్టాసమావేశముతరువాత కైరోలో అరబ్బురాజ్యాల ప్రముఖులతో రూజ్వెల్టు చర్చిల్ గారలు సంప్రదించినారు. ఆసందర్భములో ఇరాక్ ప్రతినిధి నెవ్వరినీ ఆహ్వానించకపోవటంవల్ల ఇరాక్ ప్రజలు చిన్నబుచ్చుకొన్నారు. సౌదీఅరేబియావలె [illegible] మువలెనే ఇరాకు గడియదాకా యుద్ధప్రకటనచేయని ఈజిప్టు వలెగాక యుద్ధారంభమునుంచి మిత్రత్వము క్రిందయున్న ప్రెంచిమాండేటు సిరియా లెబనాను సంయుక్త రాజ్యాలలో సభ్యత్వముగ్గిన ఏకైక అరబ్బుదేశమైన ఇరాకును ఇట్లు విస్మరించటానికేమికారణమని ఆందోళన అధికమైనది. గత యుద్ధానంతరము నందువలెనే యీయుద్ధమునందుగూడ మోసపోతామేమో అనే ఆలోచనలు గలుగుచున్నవి.

౧౭వ నిజాంరాష్ట్ర

ఆంధ్రమహాసభఆహ్వాన సంఘ ఎన్నిక

[illegible] ౨౭ ఫిబ్రవరి

ఆంధ్రమహాసభ [illegible] సభ [illegible] సమావేశము [illegible] నందు ౨౭-౨-౪౫ సాయంత్రం [illegible] సమావేశమైనది. ఆహ్వానసంఘఎన్నికలు ఈ క్రిందివిధముగా జరిగినవి.

అధ్యక్షులు:- శ్రీ సర్వదేవభట్ల రామనాథంగారు
ఉపాధ్యక్షులు:- శ్రీ కొమరగిరి నారాయణరావు
ప్రధ్యక్షులు సదస్యులుమంది.
కార్యదర్శి శ్రీ రావిళ్ల జానకిరామయ్యగారు
కోశాధ్యక్షులు శ్రీ పాటిబండ్ల రఘుపతిరావుగారు
ఇతరసభ్యులు ౨౫ మంది.

రాజరాజ నరేంద్ర ఆంధ్ర భాషానిలయము
సాయముకొరకు

“సానుభూతి సభ”

ది. ౨౩-౨-౧౯౪౫వ రోజు శ్రీయుత ద్వారా [illegible] గారి అధ్యక్షతను సానుభూతిసభ జరుపబడి [illegible] యీ తీర్మానము ఏకగ్రీవముగా అంగీకృతమైనది.

“[illegible] భాషాసేవకులు, కవివరులు కవితా విశారదులునగు శ్రీ శేషాద్రి రమణకవులలో ఒకరు శ్రీశేషాచార్యులవారు అకాలమునను మరణించినందుకు [illegible] ప్రపంచమునకు [illegible] కలిగినది.

శేషాచార్యులు కాలముచేసి [illegible] వారి [illegible] చేయుటకు [illegible] వారి ఆత్మకు శాంతియు, వారికుటుంబమునకు సమస్త [illegible] ప్రసాదించుటకు ఈశ్వరుని ప్రార్థించుచున్నాము.

సభకు శ్రీమాన్ రమణాచార్యులవారుకూడ విచ్చేసియుండిరి. వీరు తమ అన్నగారైన శేషాచార్యుల వారి జీవిత చరిత్రయు, మరణవార్తయు, [illegible] గా సభకుఅందు [illegible] వారి [illegible] వెలిబుచ్చిరి. యీ విషాదవార్తనుగూర్చి వారు వ్రాసిన [illegible] చదివి వినిపించిరి.

ఇట్లు
[illegible] సత్యనారాయణరావు
కార్యదర్శి

కేంద్ర ప్రభుత్వబడ్జెటులో 164 కోట్లలోటు

కొత్తపన్నులేవీ లేవుకాని, ఉన్నవాటిలో హెచ్చింపు

క్రొత్తఢిల్లీ ఫిబ్రవరి 28

కేంద్ర శాసనసభలో ౧౯౪౫-౪౬ సంవత్సరపు ఆయవ్యయ అంచనాను ప్రవేశపెట్టుచూ ఆర్థిక సభ్యుడు సర్ జర్మీ రైస్‌మన్‌గారు ఈ సంవత్సరం రు. ౧౬౩.౯౭ కోట్ల ఆదాయపు లోటున్నదని తెలిపినారు ౧౯౪౫-౪౬ ఆయవ్యయ అంచనా వివరాలిట్లున్నవి,

సివిల్ వ్యయాలు రు. ౧౭౩.౪౦ కోట్లు
రక్షణ వ్యయాలు " ౩౯౪.౨౩ కోట్లు
మొత్తము వ్యయం " ౫౧౭.౬౩ కోట్లు
ఆదాయపు అంచనా " ౩౫౩.౬౪ కోట్లు
లోటు " ౧౬౩.౯౯ కోట్లు

ఈ లోటును పూర్తిచేయుటకు క్రొత్తపన్నులు విధించ నవసరములేకుండా, యీ క్రిందివిధముగా యిప్పుడున్నపన్నుల నధికముచేయుట అవసరమని తెలిపినారు.

రు. ౧౫ వేలకుపైగా ఆదాయమున్నవారిపైనను పెట్టుబడిలో ఎక్కువ పన్నువేయదగిన వారి [illegible] యిదివరకు రూపాయికి ఇంతవరకు [illegible] యున్నపన్ను సర్‌టాక్సు ఎక్కువ చేయనగును

పోస్టు పార్సిల్లకు యిదివరకు మాదిరి [illegible] సంబడి ౪౦ తులములవి ఆరణాలచొప్పున [illegible] వసూలు.

టెలిఫోనులుపెట్టుకొనేవానికి నూటికి ౩౦ నుండి ౩౦ వరకు రేట్లు హెచ్చించవలెను. ట్రంక్ పిలుపుల ౨౦ నుండి ప్రతిశతం ౪౦ కి హెచ్చించవలెను టెలిగ్రాములపై అర్జెంటు దానికి ఒక అణా ఎక్స్‌ప్రెస్ కు రెండణాలు సర్‌చార్జి వేయవలెను. సుదీర్ఘాగాలపై మాత్రము పానుకు రు. ౭-౮-౦ పన్ను విధించారు. సిగరెట్లు వగైరాలమీద అక్కరలేదు అధిక లాభాలపన్ను యిప్పుడున్నట్లు మామూలుగానే యుంటుంది. నిర్బంధ నిలవపద్ధతి యింకా ఒక సంవత్సరముపాటు అమలులో యుంటాది.

వీటన్నిటివల్ల ౧౬౦ లక్షల ఆదాయము వస్తుందని అంచనా వేసినారు. అందువల్ల లోటు రు. ౧౫౫.౭౯ కోట్లకు దిగుతుంది.

బ్రిటిష్‌వారు భారతదేశమునకు యివ్వవలసిన [illegible] విషయములో, యుద్ధం పూర్తి [illegible] [illegible] కూడా [illegible] అంగీకరించి [illegible] చెప్పినారు.

ఇండియాకు ఆహ్వానము

శాన్ ఫ్రాన్సిస్కోలో శాంతిసమావేశం జరిగేముందు బ్రిటిష్ సామ్రాజ్య దేశాలన్నీ కలిసి, త్వరలోనే ఒకచోట సమావేశమౌతారు. దానిలో శాంతిసమావేశములో ముచ్చటించవలసిన విషయనిర్ణయం జరుగుతుంది, ఈ సమావేశములో పాల్గొనేటందుకు ఇండియాతోబాటు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దక్షిణ ఆఫ్రికాలకు ఆహ్వానాలు పంపబడినవి.

[illegible] యీ సమావేశాన్ని విమర్శించుచూ, [illegible] సమావేశానికి ముందుగా గుసగుసగుండా [illegible] ఆందువల్ల చిన్నరాజ్యాల [illegible] స్థితికి భంగము గల్గుతుందని అభిప్రాయము తెలిపింది.

....

లండన్ నందున్న సౌదీ ఆరేబియాలిగేషన్‌వారు జర్మని, జపానులపై యుద్ధప్రకటనముగావించినారు, ఇరాన్‌గూడా జపానుపై యుద్ధప్రకటన చేసినది. యిది ఫిబ్రవరి ౨౮ నుండి అమలులోనికి వచ్చినది. బ్రెజిల్‌గూడా త్వరలోనే జపాన్‌పై యుద్ధప్రకటన చేయవచ్చు.

....

జర్మనీ, అమెరికాలు పోపుతో సంప్రదింపు

రోం, మార్చి ౨

జర్మనీనుండి ద్వారకా [illegible] సైనిక [illegible] అనేపత్రిక సమ్పాదకుడు పోప్‌గారితో ౩౦ నిమిషాలు సంప్రదించాడు. రూజ్వెల్టు యొక్క [illegible] టేలర్ [illegible] [illegible] పోపుతో సమావేశ [illegible] కొని వచ్చినాడు. ఇతను [illegible] నిమిషాలు మాట్లాడాడు. పోప్‌గారు [illegible] యిప్పటికి ఈ సంప్రదింపులు జరిగినవి. [illegible] ముఖ్యవిషయాలను [illegible].

జపాన్ పై విషవాయు ప్రయోగం

న్యూయార్కు నుండి వెలువడు “[illegible]” [illegible] జపానువారిపై విషవాయు ప్రయోగము చేయవలసినదిగా కోరుచూ వ్రాసినది.

... ...

జపాన్ప్రభుత్వములో [illegible] [illegible] దుమ్మురైనాలకు వదిమూర్తి అధికారములో ముందుకు వచ్చునని తెలుస్తున్నది.

... ...

[illegible] అధికార [illegible] హెచ్చినవి. హిమ్లర్‌కు ఆయుధాలు [illegible] [illegible] ఉద్యోగము [illegible] [illegible] తగ్గించినారు. అందువల్ల [illegible] [illegible] [illegible] [illegible] సంబంధములేదు. [illegible] ప్రచారంగా [illegible].

ఈజిప్టుప్రధాని హత్య

అక్షరాజ్యాలపై యుద్ధప్రకటనాయత్న ఫలితము

కైరో ఫిబ్రవరి ౨౫

గతరాత్రి ఈజిప్టు రాజ్యాంగసభ్యుల సభలో అక్షరాజ్యాలపై యుద్ధప్రకటన దస్తావేజులో ఈజిప్టు ప్రధాన మంత్రియగు డాక్టర్ అహమ్మద్ మాహర్ యుద్ధప్రకటనను చదివి వినిపించి అక్కడనుండి వెనే బయటపోవుటకై బయటికి వెడలగానే ఒక యువకుడు రివాల్వరుతో అతనిపై గుండ్లవర్షము కురిపించి హత్యగావించెను.

[illegible] పార్లమెంటు సభ్యులందరు సమావేశమైయుండిరి. అంతేగాక అక్షరాజ్యాలపై యుద్ధప్రకటనను విను ఉత్సాహములో ప్రజలుకూడ తండోపతండములుగావచ్చి పార్లమెంటుభవన అవరణములయందు గుంపులుగూడియుండిరి. ప్రధాని బయటికివచ్చుటను హంతకుడు రివాల్వరుతీసి కాల్చుటకు అందరును చూచుచునేయుండిరి. కాని నిర్ఘాంతులైయూరకుండిరి. తుట్టతుదకు హంతకుడు పట్టుకొనబడె. ప్రభుత్వాధికారుల వ్యతిరేక నగులచే యీపనిని చేసితినని ఒప్పుకొనెను, అతనితోయున్న యింకా కొందరుకూడ అరెస్టుచేయబడిరి. ఈహత్యకు యింతేకారణమా, లేక యింకా ఏదైన పెద్దకుట్ర దీనివెనుక యున్నదా? అన్నవిషయము ఆలోచనలోయున్నది.

[illegible] గొప్ప రాజనీతిజ్ఞుడుగనుగుటయే తన మరణమునకు ఈజిప్టుప్రజలందరూ దుఃఖము వెలిబుచ్చినారు.

[illegible] మహమ్మద్ పాషా [illegible] విదేశ వ్యవహారమంత్రిగను [illegible] ప్రధానిగా నియమింపబడి అక్షరాజ్యాలపై యుద్ధప్రకటనను అంగీకరించుట సంతకముచేసెను.

[illegible] ప్రధాని వచ్చుటచే ఈజిప్టు మంత్రివర్గముయొక్క విధానములో ఏట్టి మార్పులుండవని తెలియుచున్నది.

[illegible] సోవియట్ [illegible]

[illegible] “[illegible]” [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వారు బయలుదేరి వచ్చినారు.

గోలకొండ పత్రిక

తారణ నం ఫాల్గుణ బ॥ ౬ సోమవారము

తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభోత్సవము

మన శాసనసభలో ప్రసంగములు

మొదటి వ్యాసమున మేము, శాసనసభలో గౌరవనీయులగు విద్యాశాఖామాత్యులు సల్పిన యుపన్యాసములోని యొక విషయమును విమర్శించి యుంటిమి. ఈ వ్యాసము హిజ్ ఎక్సెలెన్సి ప్రధానమంత్రిగారు పై సమావేశమున చేసిన ప్రారంభోపన్యాసములోని యొక యంశమును గురించి మా యభిప్రాయములు వెల్లడించుచున్నాము.

ఇప్పటి శాసన సభలో ప్రధానమంత్రిగారు ప్రారంభోపన్యాసము చేయుదురని విన్నప్పటి నుండియు శ్రీ వారిభాషణము చాలా ముఖ్యాంశములతోగూడినదై యుండగలదనియు, దాదాపు ఏండ్లక్రిందట [illegible] షహారేవర్ [illegible] ఫసలినాడు ప్రకటింపబడిన రాజ్యాంగ సంస్కరణములను ఆమలు లోనికి దెచ్చు విషయమున [illegible] [illegible] [illegible] గలదనియు జనులు ఆలోచించియుండిరి. కాని ఈవిషయమున ఇంతకు పూర్వమువలెనే నిరాశా జనకములగు మాటలు వినబడినవి.

రాజ్యాంగ సంస్కరణములను గురించి మన ప్రధాన మంత్రిగారిట్లు సెలవిచ్చిరి.

> "రాజ్యాంగ సంస్కరణల ప్రకారము శాసన సభ మొదలగునవియు సంస్థలు స్థాపితములు కావలెనని యున్నచో వానికన్నికల పట్టికల సిద్ధపరుపటకై సాధన సామగ్రులు ఇప్పుడు సంపాదింప బడుచున్నవి."

బ్రిటిషిండియాలోనే కాక, అనేక దేశీయ రాజ్యములలో చాల చిన్నవానిలో గూడ రాజ్యాంగ సంస్కరణము [illegible] నేటికాలమున, దేశీయ [illegible] నాయకమణియనియు, సర్వవిషయములలో నభివృద్ధి మార్గమున నున్నదనియు తరచుగా ప్రశంసింప బడుచున్న మనరాజ్యమున ప్రధానమంత్రిగారి నోట యిట్టినిరాశాజనకములగువాక్యములు వెడలుట ఎంత సంతాపకరమో వక్కాణించ వలయునా?

మనశాసనసభ స్థాపింప బడి ౩౧ సంవత్సరముల కాలముగడిచినది. మనప్రభుత్వమువారును ప్రజాసంస్థయును ఎందుచేత ఉపేక్షించిరో చెప్పజాలము కాని యింత కాలము జరిగినచో మన శాసనసభకు స్వర్ణోత్సవము (Golden Jubilee) జరుగుట అగత్యమైయుండెను. ఇంతటిదీర్ఘ కాలములో బ్రిటిషిండియాలోని శాసనసభలు ఒకసారికాదు మూడుమారులు సంస్కరింపబడినవి. ఒకసారికంటే మరియొకసారి ఎక్కువ అధికారముగా అసభలు విశాలపరుపబడినవి. వానియధికారములు క్రమముగా పెంపొందినవి. దేశీయ రాజ్యములలో కూడ అనేకములలో సర్కారి పాలనమునకు రాజులు నేర్పరుచుకుని తగిన విధమున శాసనసభలు ఎంతో సంస్కరింపబడినవి; కాని మనశాసనసభ ఎట్టి అభివృద్ధియులేక నాటికినేటికి [illegible] వెంట్రుకవాసి [illegible] యుస్నది. ఎంతటి దురవస్థ [illegible]!

మనశాసన సభను విశాలపరుప వలయునను సంకల్పము హి. ఎ. హె. మన ప్రభువు గారికిపలుగ లేదనజాలము, నేటికి ౧౦ ఏండ్ల క్రిందనే వారికట్టియుద్దేశము ఆనిందియుండెను. రాయ్ బాలముకుందుగారు ప్రత్యేకాధికారిగా నేర్పడి నివేదిక సిద్ధపరచియుంచిరి కాని యది యిన్నినాళ్ళు మూలబడియున్నది. తర్వాత కొన్నిదినములకు నాణకేతర ఉపసంఘము నిజామత్ జంగ్ కమిటీ యనునది స్థా

పితమైనది. ఆయన నేటి? వారిసూచనలును అట్లే మూలబడియుండెను! మహాదప ప్రభువున్నముగా అయ్యంగారు కమిటిని ప్రభువుగారు ఏర్పరచిరి. వారుఎంతో కష్టించి తమసూచనలు సిద్ధపరచి ప్రభువు సన్నిధికంపియుండిరి వానిలో మంచిచెడ్డలగు హెచ్చుతగ్గులు చేయించి ప్రభుత్వమువారు అసాధారణజరీదారూపమున ౧౩౪౮ ఫసలినాడు ప్రకటించిరి. సంస్కరణలుఇదిగో వచ్చెను అదిగో వచ్చెను అనిపించెను కాని ఆరేండ్లుకావచ్చినప్పటికిని మనశాసన సభ ౩౧ ఏండ్ల క్రిందటివలెనే పాడుకొని సందువదలకుండ నున్నది: ఇప్పటికిని ఎన్నికల పట్టికలు సిద్ధము కాలేదట! వానిసిద్ధపరచుసాధన సామగ్రులు మెల్లమెల్లగా సంపాదించ బడుచున్నవట! సంస్కరణములు ప్రకటించు దిన ఆరేండ్లకు దఃగొప్ప సందేశము మనకు అందజేయబడినది. ఎంతటి నిస్సహాయత వ్యక్తమగుచున్నది!

ఈ గమనవేగము ననుసరించినను శాసనసభలో సంస్కరణములు అమలులోనికివచ్చు శుభముహూర్తమునకు ఇంకను ఎంతకాలము జరుగునో నిర్ణయించుట దుస్సాధ్యము. ప్రధానమంత్రిగారైన అట్టి కాలనిర్ణయము చేయలేదు. ఎట్లు చేసెదరు? సాధనసామగ్రిని సంపాదించుటలో ఎంతకాలము పట్టునో వారి యూహకు సాధ్యపడలేదు. కట్టినచో ఉదారాశయములను శ్రీవారు స్పష్టముగా చెప్పుచుందురు. [illegible] రాజ్యాంగ విషయమున మనరాజ్య అభివృద్ధి [illegible] లయునను వాంఛ [illegible] ఉన్నది. కాని ఇదివిశ్వమహాపశ్ని స్థానమైపోయినది సంగతి నిర్ధారణచేసి చెప్పుట దుస్తరమైనట్లు కనవచ్చుచున్నది: కనుకనే వారట్లు సెలవిచ్చుటతో తృప్తినందిరి: ఇక మనరాష్ట్రమునరాజ్యాంగ సంస్కరణల సమస్య దైవాధీనమని తలంతమా?

పశువ్యాధి

లక్ష్మీపురం ౨౩ ఫర్వరి

లక్ష్మీపుర గ్రామము సిరిసిల్లకు అతి సమీపమున గలదు. ఇది తాహారు(?)కింది పల్లె. పొరుగు గ్రామములతో విరివిగా పశువ్యాధి ప్రబలి పశువులు మరణించుచున్నవి: ఆ గాలి ఇచ్చటికి సోకినది. పెద్దరోగం అంటు వ్యాధిగాక, దీనిని "గాలి" యని అందురు. గాలి వీచినట్లే ఈ వ్యాధి ప్రబలును, సర్కారువారు మందులుపైనుండి సరిగా సప్లయి చేయనట్లు తెలియుచున్నది. వారములోఁజాలక్రితము వరకాస్తు పెట్టుకొన్న పేటిపటకు అడిగిన మహానుభావుడే లేడు.

సిరిసిల్లకు అరిచేయునగం గ్రామపుగలే ఇట్లున్న దూర గ్రామముల గతేమి? రైతులు వైద్యులను ప్రాధేయపడుచున్నారు. ముదుపులు గిట్టుచున్నవి. దీపములను [illegible]న్నారు. మొదలైతే ఏడుదులకే ఈగిలించే వ్యాధి. మొబలేఎంతకాలముదో రైతులను పాడిపంటను. ఈ గాలిరోగములవల్ల మరింత సంభవించినవి. ప్రభుత్వమువారు చిత్తమే చర్య తీసుకొనిన్న రైతులు గొప్పమెప్పు తెలిగిలరు.

ఇట్లు
తింగిరెడ్డి వెంకటరెడ్డి
రైతు, లక్ష్మీపురం [illegible]

ఆంధ్రసారస్వతపరిషత్తు

మహాశాయు [illegible] ౧౭-౩-౪౫ వ. [illegible] పరిషత్తు [illegible] హైదరాబాదు సాహిత్యసభ [illegible] ఆదేశానుసారం సాహిత్య సప్తాహం శ్రీకృష్ణ గ్రంథాలయములో ౭ ౨౪-౩-౪౫ [illegible] శ్రీమాన్ [illegible] [illegible] సభాపతిత్వమున [illegible] [illegible] సాహిత్యమునుగురించి ఉపన్యాసములు జరుగును.

ఇట్లు
[illegible]
కార్యదర్శి [illegible]

హి. ఎ. హె. బిరార్ యువరాజు గారి

శుభహస్తములచే ప్రారంభము

మల్లాపురం ౨౮ ఫిబ్రవరి

తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభోత్సవము జరుపుటకై హి. ఎ. హె. బిరార్ యువరాజుగారు నేటుదయము ౧౧ గంటలకు యిచ్చటకు దయచేసిరి. మద్రాసు గవర్నరు దంపతులు గూడ యీ సందర్భమున విచ్చేసియుండిరి. శ్రీ బిరార్ యువరాజుగారు ప్రాజెక్టుయొక్క నమూనా చిత్రములను పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి నవాబ్ జైన్‌యార్ జంగు బహద్దరుగారు వివరించుచుండగా దర్శించిరి. ప్రాజెక్టు ప్రారంభోత్సవానంతరము జరిగిన అల్పాహారవిందులో శ్రీ మద్రాసు గవర్నరు దంపతులును శ్రీ బిరారు యువరాజుగారును పాల్గొనిరి. ౧౦. ౨-౧౫ నిముషములకు గవర్నరు గారు మద్రాసు వెళ్లిపోయిరి. తరువాత యువరాజుగారు హైద్రాబాదునకు ప్రయాణమైరి శ్రీ నిజాం ప్రభుత్వనిర్మాణశాఖా మంత్రిగారగు..... గౌ. నవాబ్ జైన్‌యార్‌జంగు బహద్దర్ వారు హిజ్ హైనెస్ శ్రీ బిరారు యువరాజుల వారికి సమర్పించిన

వినతిపత్రము

యువర్ హైనెస్!

ఘనత వహించినతాము తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభమునకు నేడిక్కడకు దయచేయుట పబ్లిక్‌వర్క్సు శాఖకును, తద్వారోద్యోగులకును ఎంతో గౌరవ ప్రదమైన విషయము. హి. ఎ. హె. శ్రీ ప్రభువరేణ్యులు ఈ ప్రాజెక్టుయందును ప్రజా శ్రేయస్సు ఎడలను చూపుచున్న శ్రద్ధను తమను ప్రతినిధిగా ఈ సందర్భమున పంపుట తార్కాణమై యున్నది.

ఈసందర్భమున మద్రాసు గవర్నరు వారి సతిమణియు ఇక్కడకు దయచేయుట మిక్కిలి సంతృప్తి కరమైన విషయము. మేము గవర్నరు దంపతులకు హృదయ పూర్వక స్వాగత మిచ్చుచున్నాము.

నాగరికతయొక్క అభివృద్ధి నదులు వాని నీళ్ళు ఉపయోగించుటపై ఆధార పడియున్నది. నదుల నీరు సరిగా ఉపయోగించుటవలన లక్షలకొలది భూములు సస్యశ్యామలమై బీడుప్రాంతములు పారిశ్రామిక కేంద్రములై కళకళలాడసాగినవి. వ్యవసాయమును నీరుపై ఆధారపడియున్నది. నీటి సహాయములు లేనందువ వ్యవసాయము చేయగల పద్ధతి యుండను కనిపెట్ట బడవలసియున్నది. ఆహార విషయమునను ఇతర అవసర పదార్థముల విషయమునను ప్రతిదినం స్వయం పోషకము కావలసిన అవసరమును ప్రస్తుతయుద్ధము బోధించినది. మనది ముఖ్యముగ వ్యవసాయ దేశము. కాని దినదినప్రవర్ధమానమగుచున్న మన జనసంఖ్య కావలసినంత అహారమును మనము పండించుటలేదు. ఏప్రాంతములందు వ్యవసాయమునకు మంచినీటి సౌకర్యములు గలవో అక్కడ వస్తువులు సమృద్ధిగా పండుచున్నవి.

దక్షిణదేశమునకు అడ్డుగా ప్రవహించుచున్న గొప్ప నదులలో తుంగభద్రయొకటి. మైసూరు రాజ్యములో పడమటి కనుమలయందు పుట్టినతుంగభద్రి అను రెండు నదులు కలిసి దీనికి తుంగభద్రయని పేరు వచ్చినది. ప్రాచీన కాలమునందుకూడ దీని నీళ్ళునదికి యిరుపైపులను ఉన్నభూములను సాగు చేయుటకు ఉపయోగింపబడినట్లు నిదర్శనములు గలవు. నేటికికూడ దీని చిహ్నములు కనిపించుచున్నవి. మొత్తముగను ఈ నదినీళ్ళు నాగునకై ఎక్కువగా ఉపయోగింపబడ లేదనుట స్పష్టము

చిరకాలమునుండి ఈ ప్రాజెక్టు విషయము మద్రాసు, బొంబాయి, మైసూరు, హైద్రాబాదు ప్రభుత్వముల మధ్య చర్చలు జరుగుచూ వచ్చెను. ఈ నది ప్రవహించుచున్న ఈనాలుగు ప్రాంతముల హక్కులను నిర్ణయించు విషయమై ఈ చర్చలు జరిగెను.

౧౯౪౦ జూన్ నెలలో మల్లాపురం దగ్గర ఒక వాయువు [illegible] విషయము చర్చకు వచ్చెను. హైద్రాబాదు ప్రభుత్వము యొక్కయు, ఇతరప్రభుత్వముల యొక్కయు, ప్రతినిధులు అనేకసార్లు సమావేశమై ఈనదినీటి పంపకము విషయము చర్చించిరి. నీని పరిష్కారమునకై ఒక [illegible] నిర్ణయింపవలెనని [illegible]. [illegible] నెలలో [illegible] పంపకము విషయమై ఒక సూత్రము తయారు చేయబడెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నవాబ్ [illegible] మాపిన శ్రద్ధకును వారి ప్రభుత్వము మాపిన సహాయమునకును కృతజ్ఞులము.

ఈప్రదేశములో నది [illegible] ఫుట్ల [illegible] [illegible] [illegible] అన్నిటికంటె పొడవైనచోట [illegible] ౧౫,౦౦౦ అడుగుల పొడవుండు [illegible] ౧౩౫,౦౦౦ మిలియన్ ఘనపుటడుగుల నీరు [illegible] ఉండును. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రెండు [illegible] ఈ నది [illegible] [illegible] ఏండ్లు పట్టును.

రిజర్వాయరు నుండిరెండు కాలువలు నదికి ఇరుగట్టులను చీలిపోవును. కుడివైపునున్న కాలువ ఒకప్పుడు ఈ రాజ్యమునకుచెంది బ్రిటిష్ ప్రభుత్వమునకు దత్తముచేయబడిన కర్నూలు బళ్ళారి జిల్లాల భూములను సాగుచేయును. ఎడమవైపునున్న కాలువ ౧౫౦మైళ్ల పొడవు కలిగియుండును. రాయచూరు జిల్లాలో ౨.౫ లక్షల ఎకరముల భూమిని సాగుచేయగలదు, ఇప్పుడు ౬ లక్షల ఎకరములభూమిని సాగుచేయును. ఈ కాలువ ఈ జిల్లా ప్రజలకు ఒక క్రొత్త జీవితమును, ఆశను ప్రసాదింపగలదు. ఈ ప్రాంతము ఎల్లప్పుడు క్షామ బాధితమై ఉన్నదనుట శ్రీవారికి విదితమే. కర్ణాటక జిల్లాలలో అరవు పశువుల మేతకై పచ్చికమైదానములు మిక్కిలి తక్కువగనుండుటచే ఈ కాలువనీరు అందుకై ఉపయోగించుటకు నిశ్చయింపబడినది. ఈ పద్ధతి మొదటిసారి అనుసరింపబడుచుండుట గమనింపదగిన విషయము,

మరొక ముఖ్య విషయమేమనగా ఈకాలువ పడవల రాకపోకలకై ఉపయోగింపబడును. దీనివల్ల రాకపోకలు చౌకఅగును. ఈ కాలువ జలపాతముల నుండి లక్షకిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తీయబడును. దీనివల్ల సంవత్సరమునకు ౩౦౦ మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తి రాయచూరు జిల్లాయొక్కయు పరిసరములందున్న గుల్‌బర్గా మహబూబ్‌నగర్ జిల్లాలయొక్కయు పారిశ్రామికాభివృద్ధికై ఉపయోగింపబడును. దీనివల్ల పెక్కు క్రొత్త పరిశ్రమలు అభివృద్ధి కాగలవు. చౌక విద్యుచ్ఛక్తి అట్టి అభివృద్ధికి అవసరమగుట తెల్లమే. ఒకప్పుడు సుప్రసిద్ధమైన రాయచూరుజిల్లా బంగారపు త్రవ్వితీయు పరిశ్రమ దీనివల్ల పునరుద్ధరింపగలదు.

ఈప్రాజెక్టు పూర్తియగుటకు ౨౦కోట్ల రూపాయిలు ఖర్చగును. కరవునుండి ప్రజలను రక్షించుటకు దీనివల్లకలుగుప్రయోజనమునకు ఈఖర్చుఎంతవరకు సమంజసమో యూహింపవలసియున్నది. పెట్టుబడి మీద లాభమువచ్చు కొన్ని లాభదాయకమైన ప్రణాళికలుగూడా వేయబడినవి. అంతేకాదు గోదావరి కృష్ణా నదులనీరుకూడా ఇదేవిధముగాఉపయోగించుటకు ఆలోచనలు జరుగుచున్నవి. వానివల్ల మన రాజ్యము ఆహారము ఇతర అవసరమగు వస్తువుల విషయములో స్వయం సంపూర్ణమగుటయే కాక దక్షిణదేశమునకు ధాన్యపుగాదికాగలదు.

ఈప్రాజెక్టువల్ల సంపత్సౌభాగ్యములను పొందు ఈ జిల్లా ప్రజలయొక్క కృతజ్ఞతను దయామయులగు మన ప్రభువరేణ్యులకు తెలుపవలసినదిగా వినయపూర్వకముగ తమ్ము ప్రార్థించుచున్నాము. తరతరములవారు శ్రీవారికి దీనికై కృతజ్ఞులైయుందురు రాజ్యపు ప్రజలుకూడ దీనికి కృతజ్ఞతాపరులు కావలసియున్నది. హి. ఎ. హె. శ్రీ ప్రభువరేణ్యులు దీర్ఘాయుష్కులై సుఖులై ఇప్పుడు ఆలోచించబడుచున్న ఇతరపెను గొప్ప ప్రణాళికలను అమలులో పెట్టుదురుగాకయని సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాము

నేను 'తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభసూచకముగా ఈ శైలానును ఆవిష్కరణ మొనర్పవలసినదని శ్రీ వారిని ప్రార్థించుచున్నాను హి. ఎ. హె. శ్రీ ప్రభువరేణ్యుల ఐశ్వర్యాది ఐశ్వర్యాభివృద్ధి సంపత్సౌభాగ్యములు ఒసంగుగాక!

హిజ్ హైనెస్ శ్రీబిరారు యువరాజులవారి ప్రత్యుత్తరము

హి. ఎ. హె. శ్రీ ప్రభువరేణ్యుల ఆజ్ఞానుసారము తుంగభద్రా ప్రాజెక్టు ప్రారంభము నేను జరుపగలుగుట నాకెంతయు గౌరవమని యెంతును. ఈ నదినీరు ఈ విధముగా వినియోగపడుట ఇట్టిదే పెక్కు ప్రణాళికలు శ్రీ నిజాం రాజ్యముయొక్క పారిశ్రామిక వ్యాపార వ్యవసాయకాభివృద్ధియగును. దేశమునకు నిస్సందేహము. నదులచే సేవ్యమగుచుండిన భూప్రాంతములు మానవ సంస్కృతికి ఉయ్యాలలై ఫలించినవి. ఆ ప్రాంతముల కలసౌభాగ్యమే దానికి కారణము తుంగభద్రా నదినీరు ఈ జిల్లాలలో సౌభాగ్యమును పంచి రాజసౌకర్య సౌకర్యములు కల్పించి పల్లె పట్టణములందు విద్యుచ్ఛక్తిని విద్యుద్దీపములను ఇచ్చి యీ ప్రాంతమునకు [illegible] మార్చి ఒక క్రొత్త సంస్కృతిని ఉపక్రమించిన ప్రమాణము ప్రసాదింపగలవని ఆశింపవచ్చును. యీ ప్రాజెక్టు సిద్ధపరచుటకు ప్రారంభమై అనేకసంవత్సరములైనను నేటికైనను చిక్కులన్నియు మద్రాసు ప్రభుత్వముతో పరస్పర సహకారములో [illegible] [illegible] [illegible] సమస్త విషయములు యీ విధముగ పరిష్కరింపబడుట శుభసూచకము. దీనికి కారణం హి. ఎ. మద్రాసు గవర్నరు చూపిన వ్యక్తిగత శ్రద్ధయు సహాయసహకారము నేను యీ సందర్భమున అక్కడకు వచ్చినందుకు హి. ఎ. గవర్నరుకు హృదయపూర్వక స్వాగత మిచ్చుచున్నాను. యీ ప్రాజెక్టును ఇంతవరకు తెచ్చిన ఉద్యోగస్థులందరును కృతజ్ఞులను.

[illegible] తెలుపవలసిన బాధ్యత [illegible] హి. శ్రీ ప్రభువరేణ్యుల, సంతోష భాగ్యములను అందజేయుదును: శ్రీవారి ఆదేశానుసారము [illegible] రాజ్యముక్రింద ప్రారంభింపబడిన యీ ప్రణాళిక నఫలతను చూపునట్లు శ్రీవారికి ఆయురారోగ్యముల భగవంతుడు ప్రసాదించుగాక యని నేనిపోటు నేను కూడ ప్రార్థించుచున్నాను.

ప్రాజెక్టును ప్రారంభించుటకు శైలానును నేను సంతోషముతో ఆవిష్కరించుచున్నాను.

రజతోత్సవము

ఓరుగల్లునందలి ఆంధ్రగ్రంథాలయమగు శ్రీ శబ్దానుశాసనాంధ్ర భాషామందిరముయొక్క రజతోత్సవము అట్టహాసముగా ౨౫, ౨౬, ౨౭ తేదీలందు సరియగు సోమ, మంగళ, బుధవారములలో జరుగును, ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షతవహింతురు, శ్రీయుతులుమాడపాటి, సురవరము, కురుగంటి, హరిసర్వోత్తమరావు శివశంకరశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, మామునూరి నాగభూషణరావు మున్నగు సుప్రసిద్ధులు సభలలో పాల్గొందురు. రజతోత్సవసంచిక ఉత్తమ వ్యాసములతో సర్వాంగ సుందరముగా ప్రకటనకు సిద్ధమగుచున్నది.

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

పద్మశాలి సభలు

సిరిసిల్ల ౨౩-౨-౪౫

సిరిసిల్లలో ఏర్పడిన అఖిలభారత పద్మశాలి మహాసభ ప్రచారార్థము విశామహ శ్రీమాన్ వద్దెపల్లి విరోబా పద్మశాలిపత్రిక సంపాదకులగు శ్రీమాన్ బూర్గుల రామకృష్ణయ్య శ్రీ గుంటకనర్సయ్య పంతులుగార్లు సిరిసిల్లకు వచ్చినసందర్భమున పద్మశాలి కులజులసభ శ్రీమాన్ పులిపల్లయ్యగారిఅధ్యక్షతన జరిగెను. సభలో మహాసభా ఆదేశములు వివరించి తగిన పాలందులు జేసినపిమ్మట పద్మశాలి మహాసభ జరిపించు విషయమున పైవారి ప్రబోధమువల్ల ఆహ్వానసంఘమొకటి నియమింపబడినదగువిరాళము సమకూర్చబడినవి.

ఇంతకుముందు ౨౪-౨-౪౫ తేదిన గోపాలపురంలో శ్రీ గుంటకనర్సయ్య పంతులుగారి అధ్యక్షతను ౨౫ వ తేదిన కరీంనగరంలో శ్రీలింగిశెట్టియతిరాజముగారి అధ్యక్షతను ౨౬వతేదిన భావుపేటలోను సభలుజరిగి, తగిన కట్టుదిట్టములు గావింపబడినవి. (ఒక విలేఖరి)

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘము

హైద్రాబాద్

వైసరఘవపక్షమున (౧.౬-౫౪) ఫసలి సోమవారం ౫-౩-౪౫ తేదిన సాయంత్రం ౧౦ ౬-౩౦ లకు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయమున వేదాంతవాచస్పతి శ్రీమాన్ విద్వాన్ రాజయోగి సేనాపతి నరసింహాచార్యులు వారు (యోగప్రాశస్త్యము)అను విషయమును గురించి యుపన్యసింతురు.

అందరునురాయుచున దయచేయప్రార్థన.

ఇట్లు
కార్యదర్శి
కాం. నరసింహాచార్యులు.

కాంగ్రెసు జండాపై నిషేధము

నిర్మల్ ఫిబ్రవరి ౨౫

నిర్మల్ జిల్లా మేజిస్ట్రేటు భారతరక్షణ నియమావళి ననుసరించి ఆ జిల్లాలో ఏ పబ్లిక్ స్థలములోను కాంగ్రెసు జండానుంచరాదని ప్రకటించినారు దీనికి వ్యతిరేకముగా నడచువారు భారత రక్షణ శాసనము ౫౫ (౪) ననుసరించి శిక్షింపబడుదురు.

నిజాంరాష్ట్ర ఆంధ్ర మహాసభ

హైదరాబాదు జిల్లాసంఘము

ది ౨౫ ఫర్వరినాడు జరిగిన ఎన్నికలలో యీ క్రిందివారు హైద్రాబాదుజిల్లా సంఘమునకు కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనబడిరి,

శ్రీ కొత్తూరు శివయ్యగారు అధ్యక్షులు

శ్రీ యస్. వేంకటస్వామిగారు ఉపాధ్యక్షులు

శ్రీఅవసరాలఅనంతకామేశ్వరరావుప్రధానకార్యదర్శి

శ్రీ మెట్టూరు కేశవరావుగారు సహాయకార్యదర్శి

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిగారు కోశాధికారి

యింకా పదిమంది సభ్యులు

ఈక్రిందివారు స్థాయిసంఘమునకు సభ్యులుగా నెన్నుకొనబడిరి.

౧ శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారు ౨ శ్రీ యస్. వేంకటస్వామిగారు ౩ శ్రీకొత్తూరు శివయ్యగారు ౪ శ్రీ అవసరాల అనంత కామేశ్వరరావు ౫. శ్రీ పి. శ్రీనివాసరెడ్డిగారు ౬. ౬. శ్రీ దొడ్ల నరసింహారావుగారు ౭. శ్రీ పి.వి. నారాయణరెడ్డిగారు ౮. శ్రీ జేజె లక్ష్మయ్యగారు.

ఉదజని అంబ్

[illegible]

డ గ్రోలాముఖవల్లనే ఏర్పడ్డాయి. యివి వేరు వేరు సంఖ్యల్లో నేరువేరు విధానాలుగా అమర్చడము ఇన్నిరకాల ధాతువుం నిర్మాయిన్నాయి.
ఇంకోరైతు.—ఆయితే శాస్త్రజ్ఞులకూడా అప్పుడప్పుడు "సిద్ధాంతము తప్పు" అని అన్నది వస్తోందని ఇలా వాస్తాంత సిద్ధాంతాలు చేస్తూనే ఉంటున్నారు.
వ్య.డి.—మరి ఇలాంటి సృష్టిరహస్యాలు తెలుసుకోడానికి జరిగే కృషిగదూ. అన్నీ ఒక్కసారిగా తెలిసిపోలాయా? ఒక్కొక్కటే ఆవగాహనము పుడుంటే అంతవరకు నిజం అనుకొన్నసిద్ధాంతము మార్చుకోవలసి వస్తూ యుంటుంది.
మరోరైతు—ఈ ఆఖరుని చెప్పరే. ఏమోటు ఎలక్ట్రాని అదేంటి?
వ్య.డి.—ఎలెక్ట్రాను ప్రోటాను అనేవి [illegible] విద్యుత్తావేశాలు. ఇవి ద్రవ్యమా [illegible] అంటే ద్రవ్యముకాదు శక్తి [illegible] డే శక్తికాదు; అవును కాదు [illegible] ద్రవ్యగుణాలు, ఒకప్పుడు శక్తిగుణా[illegible] శాస్త్రజ్ఞుల్ని డిల్లపరుస్తున్నాయి; అంటే [illegible] వ్యము ద్రవ్యమే శక్తి అన్నకాదికి తెలుస్తున్నాయి.
పెద్దరైతు—వచ్చేయిగదా; నేను అదే అనుకుంటున్నాను. ఏనుగంటే ఏమిటంటే గజం అన్నాడు "గజం) అంటే ఎమిటంటే దంతి అన్నారు. దంతిఅంటే; అంటే కరి. అన్నాడు అదేమిటంటే మళ్లీ ఏనుగేనని అర్థం చెప్పేశాడుగదా?
వ్య.డి.—వచ్చినచిక్కు ఎక్కడొచ్చిందంటే ఈ ఏనుగనేది (సృష్టి) బ్రహ్మాండమైనది. దీనసంగతి తెలుసుకోవాలని ఏనుగురు గుడ్డివాళ్ళు బయలుదేరి మొదలెట్టేరట. ఒకడు చెవి తడిమి చూచి "ఏనుగంటే చేటలాగుంటుంద"న్నాడు. ఒకడు తోక పట్టిచూచి "ఏనుగంటే పొడుగ్గా పాములాగుంటుంది"న్నాడు. ఇలాగే ఒక్కొక్కడు ఒక్కొక్కభాగంఒక్కొక్కడృష్టితో చూచి చెప్పగలిగేరు. సమగ్రంగా చూచి చెప్పలేకుండాపోయేరు; కానిఅందరి దీ, అందరూ చెప్పే ఆవిచెప్పాలి. అలాగే పేరుపేరుశాస్త్రజ్ఞులూ ఒకడు భౌతిక శాస్త్రజ్ఞుడు ఒకడు రసాయనిక శాస్త్రజ్ఞుడు ఇంకొకడు ప్రకృతిశాస్త్రజ్ఞుడు, ఇలాగే అనేక రకాలు. వీరంతా సమగ్రాం చూచి చెప్పలేకే పరిశోధనలు జరుగుతున్నాయి.

[illegible]

బహిరంగలేఖ

శ్రీయుత డెక్కిన్ బ్యూలర్ కమీషనరుగారికి.

అయ్యా!

ప్రజా సామాన్యానికి విక్రయించు చిల్లర వర్తకులకు బట్టలు అందజేయు సందర్భంలో [illegible] సంవత్సరాల కొనుగోలు లెక్కను బట్టి సరకులు ఇవ్వ మనుకుని లోగడ రాము తమ ఇన్స్పెక్టర్ల ద్వారా స్పష్టము చేసివున్నారు. అందుకు భిన్నంగా గడచినాలుగు మాసములనుండి ఉ[illegible] పోర్ సేల్ వర్తకులు వారి సంఘాలనుండి తమఇష్టము వచ్చినట్లు ఇతర ప్రకులకు ఆదిస్తున్నారు. ఒకసారి లెక్కలు చూపకుండా [illegible] అని ఇంకోసారి దబ్బురావలంగా [illegible] అని వేరొకసారి ప్రత్యేకంగా ఎవరి [illegible] తమఇష్టము వచ్చినట్లు రామే ధర్మకర్తలుగా సంచరింపసాగారు. దీని వల్లన సామాన్య ఉత్పత్తికేంద్రాలలో నుండె సంఘాలు [illegible] ఇవ్వడము సిసంజేవిషయం లోపానికి ప్రజాసామాన్యానికి మేలుకూర్చే చిల్లర [illegible] ప్రవాహం ప్రత్యక్షంగా [illegible] అప్పటి ధరలలో [illegible] తప్పకవగా లభిస్తుంది మార్కెట్టు బ్లాక్ మార్కెట్టు దుమేళ్ళగా సాగుతున్న యీరోజులలో సరసవగా లభ్యమయ్యేవరకు ఇంకొక మార్కెట్టు సంగతి చెప్పనవసరంలేదు శ్రీకమీషనర్ గారు ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఒకే ఒకవర్గంవారి అభిప్రాయమే కాకుండాచిల్లర వర్తకుల ముఖ్యంగా జిల్లాలలోనుండేవారల అభిప్రాయాలను పొంది బ్లాక్ మార్కెట్టును సమూలంగా నాశనం చేస్తారని ఆశిస్తున్నాను.

ఇల్లెందు { వి. హనుమంతరావు—
[illegible]

కల్పించుపులేకాని మాఅంతా పాలనా కనిపెడితే; భూమిలో సారంలేక పరిస్థితులు సరిగాలేక మూలుగుతుంటే రోటకు మరమ్మతు లేచినపుడుచే సాధ్యం—రైతు; ఎన్నుర్చి సరిగ్గా అభివృద్ధిచేస్తే జానంతకి ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం సమకూర్చ గలంగాని ఇలా ఉంచితే ఏమిచేయగలము? ఏదో రైతుచేర్పరచిన పరిస్థితుల్లోనే పెరిగి యింత ఫలదాయం యిస్తుంటే నీవూ రైతూ నన్నే లోకువ కట్టేసేరు మీప్రశ్న చూస్తే అలాగే ఉన్నాయి!
నేను.—అబ్బె. మేము లోకువ చేసేమని అనుకోవద్దు. ఏదో రైతుల్ని హృదయంలో ఉంచుకుని అలాగడిగేను. "అందరికీ నేను లోకువైతే నాకు సంబి రామాయ లోకువన్నాట్టు!" అలాగ అందరికీ లోకువై మారైతు బతుకుతుంటే—అతడికి నువ్వు లోకువ అనుకోవాలి; అంతేగాని మీలాంటి పెద్దలంతా ఒక కందని కనిపెట్టాపోతే అతడి పనెలాగా చెప్పండి; పండించి ప్రపంచాన్ని పోషిస్తున్నాడామరి?
[[illegible] పరిశోధన స్థానంవారు కడప జిల్లా]

[పాడి - పంటలు]

ఆంధ్ర నాటకము

శ్రీ. డి. దుర్గాచలం బి. ఏ. గారు

ప్రపంచమునందలి మానవకోటియందు విజ్ఞానము పెరిగేకొలదీ వారి భావములు వివిధ రూపములుగా పరిణమిస్తూ వుంటవి. పూర్వము మన కవులు, గొప్పగ్రంధాలు వ్రాశారు, వ్రాస్తున్నారు. కావ్యములయొక్క ముఖ్యోద్దేశం ప్రజలను సన్మార్గులుగా చేయటానికే, పామరజనానికికూడా అందుబాటులో వుండటానికి యక్షగానములు మొదలైనవి వున్నవి. వీటితో పద్యరూపమైన వరళి విరామాటముగా నడుస్తుంది. విషయమును ప్రత్యక్షముగా చూపించేటట్లు కూడా వ్రాసినారు. వీటినే దృశ్యకావ్యాలు, నాటకాలు అని వ్యవహరిస్తున్నాము. నాటకమంటే చిన్న యూ పెద్దలూ అందరూ అవగాహనం చేసుకోదగినది. జీవన సాదృశ్యముయొక్క మానసికరూపమును ...

... Facial expressions ... Character actor కో తప్ప ప్రతివానికి చేతగాదు.

సంపూర్ణ అనుకరణము కళకు అవశ్యకమూ అనావశ్యకమూ అన సంపూర్ణ అనుకరణము కళకు అనావశ్యకము. కళాకారుడు వస్తువుయొక్క విశిష్ట రూపము, వస్తువుయొక్క ముఖ్యదర్శనము ... ప్రతిబింబింపచేయుటయే కళయొక్క ముఖ్యోద్దేశము ...

... గీతా ... ప్రచారము

... పారాయణము ...

జీడిమామిడి తోటలు

...

హబ్బ డబ్బ

...

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత పరిషత్తు

...

విద్యార్థులకు నిర్మాణ కార్యక్రమము

వార్ధాగంజ్ ఫిబ్రవరి ౨౫

మహాత్ముని సలహాతోను, వారి అంగీకారము పై ప్రిన్సిపాల్ యస్. యన్. అగర్వాలగారు, సూత్రములతోగూడిన ఈ క్రింది నిర్మాణ కార్యక్రమును విద్యార్థులకొరకై సూచించిరి.

(౧) భారత స్వాతంత్ర్య సాధనకై విద్యార్థులు కాంతియుతముగాను, న్యాయబద్ధముగాను పోరాడవలసియున్నను వారు రాజకీయపక్షములనుండి దూరముగా యుండవలయును. జాతీయ సమస్యలను నిశితదృష్టితో అవగాహన చేసుకొంటూ విద్యయు, స్వాతంత్ర్యముతో గూడిన నిర్మాణాత్మక భావములను పెంపొందించుకొనవలెను.

(౨) వివిధ విద్యార్థి సంస్థలను నెలకొల్పి, తమ లోతామే కలహించుకొని తమ శక్తినంతా వృథా చేసుకొనక అందరు ఏకముఖముగ నుండవలయును.

(౩) వ్యాయామంగా సంరక్షించి దేహారోగ్యమును కాపాడుకోవలెను టీ, పొగత్రాగుట, సినిమాలు మొదలైన దురభ్యాసములను మాని, తగినంత బలకర ఆహారమును భుజింపవలయును.

(౪) ఖాదీని ధరించుట అలవరచుకొని, ప్రతి దినము వడకవలెను. సాధ్యమైనంతవరకు వారు గ్రామ పరిశ్రమోత్పత్తులను వాడుచు, పట్టణములే వస్తువులుతప్ప యితరములేవియును వాడరాదు.

(౫) రాష్ట్రభాషయగు హిందూస్థానీని రెండు రకాలుగా అనగా హిందీ ఉర్దూ (వ్రాత వేరైన, కుదకు మాట ఒకటే గనుక) వారు నేర్వవలెను.

(౬) "పఠనా కేంద్రాలు" స్థాపించి, తద్వారా ప్రపంచమునందు, దేశమునందును మన నెదుర్కొనుచున్న రాజకీయ, ఆర్థిక విద్యా సాంఘిక సమస్యలను సంపూర్ణముగా గ్రహించవలెను.

(౭) తమ స్కూళ్లలోను, కాలేజీలలోను గ్రామ సేవాసంఘాలు ఏర్పాటు చేసుకొని, చుట్టుపట్టు గ్రామములలో సాంఘికార్థిక పరిస్థితుల పర్యవేక్షణ తరువాత గ్రామాంలో పిల్లలకు పెద్దలకు విద్యగరపు తరగతుల నేర్పాటు చేయుటయేగాక, భజనమండలు, వైద్యసహాయము, గ్రామ పారిశుద్ధ్య విషయమున ఎక్కువసేవ సలుపవలెను ఇవి ఎంతకాలపు సెలవులలో ఎక్కువ వీలుగా చేయవచ్చును ఇట్టిపని నక్రమ పద్ధతులపై జరుపవలెను.

(౮) రాజకీయ నిర్బంధితుల కుటుంబముల సహాయార్థమువారు నిధిని పోగుచేయవలయును తాముగూడ కనీసము దినమునకొక అణా వంతున దీనికై నిలువచేయవలయును.

(౯) తాము స్వయముగా జాతిభేదములను లోనుగాక, హిందూ ముస్లిం ఐక్యతకొరకు కృషి సల్పవలెను.

(౧౦) కనీసము తమ హాస్టళ్లలో హరిజన సేవకులనునియమించుకొని అంటరానితనమును నిర్మూలించవలెను, తరచుహరిజనవాడలకు వెళ్ళుచువారితో సంబంధములుకలిగించుకొనవలెను.

(౧౧) తమ మాతృభాషను అభిమానించుచు స్కూళ్లలోను కాలేజీలలోను మాతృభాషలో విద్య గరపుటకై ఆందోళన సలుపవలెను తమ భాష తెలిసినవారందరితో మాతృభాషలోనూ ఇతరరాష్ట్రాలవారితో హిందూస్థానీలోను వ్యవహారములు జరుపవలెను.

(౧౨) బాల్యవివాహాలు, పరదా, వరశుల్కము మొదలైన సాంఘిక దురాచారాలను తమ యాదర్శముతో అణచివేయవలెను.

(౧౩) రామాయణం, మహాభారతము, గీత, ఖురాన్, బైబిల్, గురు గ్రంథసాహెబ్ లేక జెండావెస్తా మొదలైనవాటిని జాగ్రత్తగా చదివి పరమత సహనమును అలవరచుకొనవలెను.

(౧౪) అన్నిటికంటె ముఖ్యమైనది తమ నడవడిని చక్కబరచుకొని, స్త్రీలవిషయములో పవిత్ర దృష్టి యునప్పుడు అతి పవిత్ర హృదయులై యుండవలయును.

సూదుపల్లి వార్తలు

౨౬-౨-౪౫

మా గ్రామములో పటేలు పట్వారీలు నిలువధాన్యము లెక్కలువేయుచున్నారు ఒకరైతుమాగాణి భూమిలోపండిన పంటలో అగ్నియాపోను వచ్చే సం॥ర ము విత్తనముకొరకై కొంతధాన్యము కుటుంబ పోషణకై కొంత ధాన్యము తీసి మిగత ధాన్యము నిలువద్రాయుచున్నారు కాని నాటు మాఘ్హా వచ్చుటిల నాట్లుపు వ్రతంగి మొదలగువారి కివ్వుటకు మిగలు ధాన్యమని అభిప్రాయపడలేదు ఇంకా యితర రైతులవ్యవసాయము జరుగనేరదు ప్రభుత్వము వారు రైతులవ్యవసాయముకు తగినంతధాన్యము ఉంచి మిగత నిలువగల్లా పంపుకపోవచ్చును ఇప్పటి వ్యాపంగి మగాడి పంటలకలేవి ఏలాగిచ్చుటకుగాను వట్టికి తగినంతఅనుభవములేక నెక్కువ రైతుల నిరాశచేయుటలు నుంచి చెడుపులోనీరులేదు రైతులకు నిరువిధముల నష్టముకలిగినది ప్రభుత్వమువారు దీనిని గమనించవలెనని ప్రార్థన

ఇట్లు
బుచ్చి రంగారెడ్డి సా॥ సూదుపల్లి
తా॥ పాలెం జిల్లా వరంగల్

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 82 | Published on every Monday and Thursday, Hyderabad-Dn | 5-3-45

జాతీయపక్ష గ్రామ సేవా ప్రణాళిక

దూపద్వారత దేశము ధృఢపరచినది

కమ్యూనిస్టులతో జాతీయపక్షంవారు వేరుకావడం

అఖిలభారత సమస్యయని రుజువు అయినది

గతసంవత్సరము భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభా స్థాయిసంఘ సమావేశము నిజాంరాష్ట్రాంధ్రదేశమున ఒక నూతన ఘట్టానికి అంకురార్పణము వేసింది. తత్ఫలితం మహాసభనుంచి ఒకవైపున కమ్యూనిస్టులతోనుఖంగొకవైపున మితవాదులతోను జాతీయవాదులకు విలక్షణపరని వచ్చినది. రష్యా యుద్ధములో ప్రవేశించిన తరువాత కాంగ్రెసుచే సర్దు యింపబడ్డ రాజకీయవిధానానికి భిన్నంగానుగాంఆగస్టు తీర్మానానికి విరుద్ధంగాను ప్రభుత్వానికి [illegible] ... [illegible]

[illegible]

బ్రిటిషు సామ్రాజ్యవాదుల గుప్పిటిలో దేశీయ సంస్థానములు ఉన్నంతవరకు, ప్రజా పరిపాలన నాశ [illegible] ...

[illegible]

మాసములు దాటినను పత్రికా ప్రకటనలు చేయుండా నింతవరం ఆత్మవివిహోవనలో మునుపు పోవున్నారు. అందువల్ల ప్రజలనుంచి జాతీయపక్షమువారు దూరమైపోయున్నారనే హెచ్చరిక సత్యదూరమైనది అంతేకాదు. జాతీయపక్షము కనుపెట్టిన గ్రామసేవా ప్రణాళికంటిని, మహోద్యము ఎదిరిన నాయకు [illegible] ...

[illegible]

ఈలాంటి జాతీయ సేవలను మేము ఖండించుటలేదు. [illegible] ...

[illegible]

నాగాపార్టీవారి పర్యవేక్షణలో పునర్నిర్మింపబడిన మహాసభను పోటీమహాసభయని ఇపుడు [illegible]

[illegible]

ప్రాథమిక సభ్యులుగా మాత్రం ఉండవలెనని చేస్తూవున్న ప్రకటించిన నాగాపార్టీ వారితోను, ఇతరులతోను మంచి పరివర్తనము కలిగెడిది, దీనివలన సద్భావము ప్రకటితమై నాగాపార్టీవారు స్వయముగా వీరిని ఎన్నుకొనే అవకాశము ఏర్పడెడిది, కాని ఈరెండు విధానాలు, అవలంబించుటకు గొప్పనైతిక సాహసము, త్యాగము అవసరము, గాంధీవాదులు తప్ప ఇతరులకు ఈవిధానము అర్థమగుట కష్టము. అవరణ అంతకన్న అసాధ్యము, చివరకు ఇంకొకని కృష్ణమైన పద్ధతిగాగా ఒకమహాసభ యుండెను [illegible]

[illegible]

నాగాపార్టీవారు పునర్నిర్మించుటకు [illegible] ...

[illegible]

మం. నారాయణరావు

జనాభా ఏకమం

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Press, Editor, S. Prathapa Reddy B.A., B.L.